# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 118 ప్రకాశం, బుధవారం 28- 01 - 2026 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## అన్ని దానాల కల్లా రక్త దానం మిన్న! ఆర్టీసీ ఆర్ఎం జి సత్యనారాయణ



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, ఆర్టీసీ డిపోలో ఉచిత రక్తదాన శిబిరం ఐ ఆర్ సి ఎస్ బ్లడ్ కావలి ఆధ్వర్యంలో జరిగింది. జనవరి 1వ తేదీ నుండి 31తేది వరకు జరుగుతున్న జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని శిబిరాన్ని డిఎం రాపూరి శ్రీనివాసరావు డిపో మేనేజరు ప్రారంభించారు. రీజనల్ మేనేజర్ జి .సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ అన్ని దానములలో కంటే రక్తదానము మానవ ప్రాణాలు కాపాడానికి ఉపకరిస్తాయని అన్నారు, దీనికి కార్మికులు స్పందించి రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన వారికి అభినందనలను తెలియజేశారు.రెడ్ క్రా స్ కావలి మెడికల్ అధికారి డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ అనేకమంది ప్రజలు ఆపత్ సమయంలో మీరు ఇచ్చినటువంటి రక్త దానంఉపయోగపడుతుందని చెప్పారు.,దీనికి కవిలాంటి అపోహలకి గురికాకుండా రక్తదానాన్ని 18 సంవత్సరాలకు పైబడి 60 సంవత్సరాలకు లోబడి వారు 50 కేజీల బరువు పైబడిన వారు రక్తదానం చేయవచ్చని తెలిపారు. కందుకూరు ఆర్టిసి డిపో వారు స్వచ్ఛందంగా రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించడాన్ని అభినందించారు. ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ సిఐ ప్రసాదు, టీఎంఎఫ్ , సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ కార్యక్రమ నిర్వహణలో సేవలను అందించారు. గ్యారేజ్ కార్మికులు 100 మంది హాజరకాగా. 70 మంది రక్తం దానం చేశారు.

## రోగ నిరోధిక శక్తిని పెంచుకోవాలి! అధికారులు



క్రైం కౌంటర్ ప్రతినిధి టి.నాగ బ్రహ్మం కందుకూరు రూరల్, మండలంలోని మాచవరం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. గ్రామంలో సాగు చేస్తున్న ప్రత్తి , మిరప పంటలను ఆయన పరిశీలించారు. మండల వ్యవసాయాధికారి అబ్దుల్ రహీం , కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ జ్యోతి పంటలను పరిశీలించి రసం పీల్చి పురుగులైన పెనుబంక, తెల్ల దోమ నల్లి ఉన్నట్లు గుర్తించారు. వీటి నివారణకు ఒక ఎకరానికి 20 చొప్పున పసుపు రంగు జిగురు అట్టలను ఏర్పాటు చేయాలని సూచించారు. క్రిమి సంహారకాల కన్నా ఎక్కువ పనితనం చూపిస్తాయని తెలిపారు. నానో యూరియా పిచికారి చేసుకొని మొక్కల పెరుగుదల మరియ రోగ నిరోధక శక్తిని పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉ ద్యాన సహాయలు జగదీష్, గ్రామ నాయకులు చిరంజీవి రెడ్డి , రైతులు పాల్గొన్నారు

## బ్యాంక్ ఉద్యోగుల సమ్మె కు, సి ఐ టి యు మద్దతు




గుడ్లూరుక్రైం కౌంటర్ ప్రతినిధి, వారానికి ఐదు రోజులు పని దినాలు కల్పించాలని కోరుతూ, జనవరి 27 తేదీన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా, గుడ్లూరులో కెనరా బ్యాంక్ ఉద్యోగులు చేసిన సమ్మెకు సిఐటియు గుడ్లూరు ప్రాంతీయ కమిటీ మద్దతు తెలియజేసింది. బ్యాంకు ఉద్యోగులకు సంఘీభావంగా సిఐటియు ఆధ్వర్యంలో, బ్యాంకు దగ్గర మద్దతు తెలియజేసి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియుజిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, గతంలో 9 యూనియన్ల ఆధ్వర్యంలో, బ్యాంకు ఉద్యోగుల సమస్యపై ప్రభుత్వం కొన్ని హామీలు ఇచ్చిందని, ఆ హామీలు అమలు చేయని కారణంగా, ఉద్యోగులు అనివార్యంగా సమ్మెలోకి వెళ్లాల్సి వచ్చిందని ఆయన అన్నారు. వారానికి ఐదు రోజులు పని కల్పించాలని, బ్యాంకు ఉ ద్యోగుల పై పని భారం పెరిగి ఇబ్బందులు పాలు అవుతున్నారని, ఖాళీగా ఉన్న పోస్టులు వెంటనే భర్తీ చేసి పని భారాన్ని తగ్గించాలని, ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటుపరం చేయడానికి వ్యతిరేకించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్, కొట్టే వెంకయ్య డివైఎఫ్ఐ మండల కార్యదర్శి గుత్తి మల్లికార్జున, రైతు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, దా మా కృష్ణయ్య రామాల శ్రీనివాసరెడ్డి,ఏం శుభా న్, కె. నారాయణ, సిపిఎం నాయకులు ఏం.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్తకు న్యాయం చేయడమే లక్ష్యం: చంద్రబాబు



క్రైం కౌంటర్ న్యూస్, అమరావతి: టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పార్లమెంట్ కమిటీల వర్క్‌షాప్‌లో ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన ఈ సమావేశంలో పార్టీని మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లే దిశగా పార్టీ కేడర్‌కు సీఎం దిశానిర్దేశం చేశారు. పార్టీ రోజురోజుకూ మరింత సమర్థవంతంగా పని చేసేలా బలోపేతం కావాలని పేర్కొన్నారు. అందుకే పార్టీలో యువతకు కీలక బాధ్యతలు అప్పగించామని చెప్పారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో 80 శాతం మంది కొత్త వారికి, విద్యావంతులకు ఎంపీ, ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చామని గుర్తు చేశారు. దేశంలోనే యువ పార్లమెంట్ కలిగిన పార్టీగా టీడీపీ నిలిచిందని వ్యాఖ్యానించారు.సమర్థులకే పెద్దపీట..

సమర్థులకే పెద్దపీట వేసినట్టు వెల్లడించిన సీఎం, అన్ని వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించామని తెలిపారు. పార్లమెంట్ నియోజకవర్గాల్లో జరిగే పార్టీ కార్యక్రమాలకు అధ్యక్షులు, సెక్రటరీలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఎవరు కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారో నివేదికలు తెప్పిస్తామని స్పష్టం చేశారు. పొలిటికల్ గవర్నెన్స్‌లో పార్లమెంట్ కమిటీల పాత్ర కీలకమని చంద్రబాబు తెలిపారు. పార్లమెంట్ పరిధిలో చేపట్టే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, పార్లమెంట్ అధ్యక్షులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పార్టీలో పదవులు ఇచ్చేటప్పుడు కార్యకర్తల అభిప్రాయాన్ని తప్పనిసరిగా పరిగణలోకి తీసుకుంటున్నామని తెలిపారు.

పది శాతం అదనంగా సాధించాలి..

జనసేన, బీజేపీలతో సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించిన చంద్రబాబు.. 2024 ఎన్నికల్లో కూటమికి వచ్చిన ఓట్ల కంటే కనీసం పది శాతం అదనంగా సాధించాలనే లక్ష్యంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో కూటమి మరింత బలపడిందని అన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు ఎప్పటికప్పుడు ప్రజల మధ్య ఉండాలని చంద్రబాబు సూచించారు. పార్టీ కంటే ముఖ్యమైనది ఏదీ లేదని, నిర్లక్ష్యం వహించిన వారిని పక్కనపెడతామని హెచ్చరించారు. పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి పనిచేయాలని, వచ్చిన అధికారాన్ని నిలబెట్టుకోవడం నాయకత్వం, శ్రేణుల బాధ్యత అని పేర్కొన్నారు.

కార్యకర్తే పార్టీకి అధినేత

కార్యకర్తే పార్టీకి అధినేత అని స్పష్టం చేసిన చంద్రబాబు.. ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగినప్పుడే పార్టీ శాశ్వతంగా నిలుస్తుందన్నారు. గత ప్రభుత్వంలో కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, పసుపు జెండా కోసం త్యాగాలు చేశారని గుర్తు చేశారు. ఏ పని జరిగినా కార్యకర్తలకు గుర్తింపు ఉండాలని, కార్యకర్తల ద్వారానే పనులు జరగాలన్నారు. సీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నామని, అనంతపురం జిల్లా ఆదర్శంగా ఉందని ప్రధాని మోదీ కూడా ప్రశంసించారని తెలిపారు. డబ్బులతో మాత్రమే రాజకీయాలు నడవవని, ప్రజల నమ్మకమే అసలైన బలం అని చంద్రబాబు స్పష్టం చేశారు.

పాత్ హోల్ ఫ్రీ రోడ్లు డీఎస్సీని సమయానికి నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామని, 6 వేల పోలీస్ ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు.

## తేనేటి విందు కార్యక్రమం

### మంత్రి, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు



ఒంగోలు క్రైం కౌంటర్ ప్రతినిధి,77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ బంగ్లాలో తేనేటి విందు కార్యక్రమం సోమవారం రాత్రి జరిగింది. ఈ కార్యక్రమంలో ని,జిల్లా కలెక్టర్ రాజ బాబు జిల్లా ఎస్ పి హర్షవర్ధన్ రాజు , జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ , సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు , సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్ విజయకుమార్ టూరిజం చైర్మన్ నూకసాని బాలాజీ, హుడాచైర్మన్ షేక్ రియాజ్,నగర మేయర్ గంగాడ సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## నూతన నియామకం



ఒంగోలు క్రైం కౌంటర్ ప్రతినిధి,77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా బి జె ఎం ఎస్ రాష్ట్ర కార్యాలయము ప్రకాశం జిల్లా ఒంగోలు లో చెన్నా ప్రగడ రమేష్ బాబు,జిల్లా మీడియా కోఆర్డినేటర్ నేషనల్ డైరెక్టర్ ఇండస్ట్రియల్ రిలేషన్స్ అండ్ వర్కర్స్ బోర్డు షేక్ సిద్ధాంబి చేతుల మీదుగా పదవి బాధ్యతలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్టేట్ లీగల్ అడ్వైజర్ బీజేఎంఎస్ మద్దాలి శ్రీధర్ జిల్లా అధ్యక్షుడు మధు యాదవ్ మహిళా అధ్యక్షులు జోష్ణ, షేక్ ఖాసిం వలి జిల్లా వైస్ ప్రెసిడెంట్ పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ ఉన్నం లక్ష్మీ నరసింహాశీ కుటుంబ సభ్యులకు పరామర్శ..


### వైసిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్



వలేటివారిపాలెం క్రైం కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,,మండలం లోని పోకూరు లో వైస్సార్సీపీ సీనియర్ నాయకుడు మాజీ సహకార బ్యాంక్ వైస్ చైర్మన్, మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్ ఉన్నం లక్ష్మినరసింహారావు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకొని మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జ బుర్రా మధుసూదన్ యాదవ్ పోకూరుకు వెళ్లి ఇంటి వద్ద వారి కుమారులు నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఉన్నం వీరాస్వామి , ఉన్నం శరత్ కుమార్ లను మంగళవారం పరామర్శించారు. ఆయన వెంట వలెటివారిపాలెం అధ్యక్షులు అనుమోలు లక్ష్మీనరసింహం, తోకల కొండయ్య, నియోజకవర్గం వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# సైకిల్ డాక్టర్

ఒంగోలు పరిధిలో ఎక్కడికైనా సైకిల్..



**ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,** వాహనాలను కొందరు సామాజిక హోదాకు చిహ్నాలుగా భావిస్తున్నారు. అవసరం ఉన్నా లేకున్నా వినియోగించడానికి మొగ్గు చూపుతున్నారు. ఈ తరహా తీరు పర్యావరణానికి చేటు చేస్తోందని ఒంగోలుకు చెందిన వైద్యుడు కొర్రపాటి సుధాకర్ భావించారు. చికిత్సను తన నుంచేప్రారంభించాలనుకున్నారు. ఒంగోలు నగరంతో పాటు చుట్టుపక్కల ఇరవై కి.మీల వరకు ఏ చిన్న పని ఉన్నా గత పదిహేనేళ్లుగా సైకిల్‌పై ప్రయాణానికే ప్రాధాన్యమిస్తున్నారు. ప్రతిరోజూ ఇంటి నుంచి ఆసుపత్రికి ఇదే తరహా తీరు. ఇటీవల సంక్రాంతి పండగకు నగరం నుంచి 42 కి.మీ దూరంలో ఉన్న స్వగ్రామమైన తాళ్లూరు మండలం కొర్రపాటివారిపాలేనికి సైకిల్‌పై వెళ్లి వచ్చారు. 2016లో పురుడు పోసుకున్న ప్రకాశం గ్లోబల్ ఎన్నారై ఫోరమ్(పీజీఎన్ఎఫ్) అనే సంస్థకు ఈ వైద్యుడు కన్వీనర్‌గా ఉన్నారు. జిల్లా నుంచి విదేశాల్లో స్థిరపడిన 200 మంది వరకు ఇందులో సభ్యులు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఈ సంస్థ తరఫున ఇప్పటికి సుమారు వెయ్యి వరకు సైకిళ్లను ఉచితంగా అందజేశారు. 170 ప్రభుత్వ పాఠశాలలకు పుస్తకాలను సమకూర్చారు.

# కూచిపూడి నాట్య గురువు కే లక్ష్మిని అభినందన

## ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి



**ఒంగోలు క్రైశీకౌంటర్ ప్రతినిధి,.** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన వేడుకలలో శ్రీ విఘ్నేశ్వర కూచిపూడి నాట్య లయంకు చెందిన నాట్య గురువు కే లక్ష్మిని ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజాబాబు ప్రసంశించారు. ఈ వేడుకలలో కూచిపూడి నాట్యాన్ని శ్రీ విఘ్నేశ్వర కూచిపూడి నాచారాలయంలో శిక్షణ పొందుతున్న స్టూడెంట్ రుషికా రెడ్డి చక్కటి నాట్యాన్ని ప్రదర్శించారు. గరుడ గమన నాట్యాన్ని చక్కగా ప్రదర్శన చేశారు.చిన్నారిని అద్భుతంగా తీర్చిదిద్దిన నాట్య గురువు కే. లక్ష్మి ప్రశంసనీయమని ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజబాబు అన్నారు .ఈ సందర్భంగా నాట్య గురువు కే లక్ష్మినీ పలువురు ప్రశంసించారు. కూచిపూడి నాట్యం నేర్పడం ద్వారా విద్యార్థులలో సంస్కారం వారిలో సృజనాత్మకత విలువలు పెరుగుతాయని చెప్పారు. 7780698718 నెంబర్ను సంప్రదించాలని నాట్య గురువుకే లక్ష్మి పేర్కొన్నారు. 77 వ గణతంత్ర వేడుకలు సందర్భంగా మాకు ఈ అవకాశాన్ని కల్పించిన ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజాబాబుకు కనపడి ఉంటామని నాట్య గురువుకే లక్ష్మి తెలిపారు. చిన్నప్పటినుండి చిన్న చిన్నారులకు కూచిపూడి నాట్యాన్ని నేర్పటం ద్వారా వారిలో నైతిక విలువలు ఆధ్యాత్మిక భావన పెరుగుతాయని తెలియజేశారు.

# ఉమ్మడి జిల్లాలో కాకినాడ-జొన్నాడ, కాకినాడ-రాజమహేంద్రవరం కెనాల్ రోడ్లకు ఓకే

**పీపీపీ విధానంలో నిర్మాణ సాధ్యాసాధ్యాలపై ముగిసిన ఎల్ఎన్ మాలవ్య సంస్థ సర్వే**

**కాకినాడ-జొన్నాడ రహదారి అభివృద్ధికి రూ.225 కోట్లు ఖర్చవుతుందని అంచనాకరప, వేళంగి, ఆలమూరు, మండపేటలలో బైపాస్‌ల నిర్మాణంతో భారీగా ఖర్చు**

**కెనాల్ రోడ్డు అభివృద్ధికి రూ.170 కోట్ల వరకు వ్యయం అవుతుందని అంచనా**

**అనపర్తి, వేమగిరి, కేశవరం, వేట్లపాలెం, బ్రహ్మదేవంలో బైపాస్‌లు అవసరంగా నిర్ధారణ**

**భూసేకరణకే వందల కోట్లు ఖర్చవుతుందని అంచనా : భారమంతా రాష్ట్ర ప్రభుత్వానిదే**



**క్రైం కౌంటర్ న్యూస్ :** సొంత నిధులతో రహదారి నిర్మించి ఆనక టోల్ వసూలు చేయనున్న ప్రైవేటు కంపెనీఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కాకినాడ-రాజమహేంద్రవరం కెనాల్ రోడ్డు, కాకినాడ- జొ న్నాడ రోడ్డు అత్యంత కీలకమైనవి. పలు పట్టణా లు, జాతీయరహదారిని కలిపే ఈ రహదారులు గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పూర్తిగా ధ్వం సం అయ్యాయి. ఏమాత్రం మరమ్మతులకు నోచుకోక ప్రయాణికులకు నరకం చూపించాయి. ప్రభుత్వం మారిన తర్వాత వీటిపై అధికారులు గుంతలు పూడ్చారు. మరోపక్క కీలకమైన ఈ రెండు రహదారులను విస్తరించి కొత్తగా నిర్మించ డానికి అయ్యే ఖర్చును ప్రభుత్వ, ప్రైవేటు భాగ స్వామ్యం ద్వారా భరించాలని గతేడాది సీఎం చంద్రబాబు ఆదేశాలతో అధికారులు ప్రతిపాద నలు సిద్ధం చేశారు. కాకినాడ జిల్లా నుంచి కోన సీమ జిల్లాను కలిపే కాకినాడ-జొన్నాడ రహ దారి ద్వారా రావులపాలెం జాతీయ రహదారికి చేరుకోవచ్చు. అయితే ఈ రోడ్డు కాకినాడ నగరం నుంచి కరప, వేళంగి, రామచంద్రపురం, మండ పేట, ఆలమూరు మీదుగా వెళ్తుంది. నిత్యం ఈ రోడ్డు భారీగా రద్దీగా ఉంటుంది. రావులపాలెం, విజయవాడ, హైదరాబాద్ వెళ్లే బస్సులు, కార్లు, ఇతర లారీలన్నీ ఈ దారి మీదుగానే ప్రయాణిస్తాయి. కానీ ఎన్నో ఏళ్ల కిందట నిర్మించిన ఈ రహదారి ఇప్పుడున్న ట్రాఫిక్‌ను ఏమాత్రం తట్టు కోలేని విధంగా మారింది. రోడ్డు ఎక్కడికక్కడ చాలా చిన్నది కావడంతో వచ్చిపోయే వాహనాల కు ఏమాత్రం సరిపోవడం లేదు. అటు అనేక చోట్ల పట్టణాలు, గ్రామాలు ఉండడంతో అత్యం త నెమ్మదిగా ప్రయాణించాల్సిన పరిస్థితి. ఈ నేపథ్యంలో ఈ ఆర్అండ్‌బీ రహదారిని పీపీపీ విధానంలో భారీస్థాయిలో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అటు 50 కిలోమీటర్ల పొడవున్న కాకినాడ-రాజమహేంద్రవరం కెనాల్ రోడ్డు సైతం ఈ రెండు నగరాలను కలిపే కీలక రహదారి. ఒకరకంగా ఏడీబీ రోడ్డుతో పోల్చితే కెనాల్ రోడ్డు ద్వారా రెండు నగరాల మధ్య దూరం తక్కువ. ప్రస్తుతం అనేక లారీలు, కార్లు, బస్సులు ఇతర వాహనాలన్నీ ఈ రోడ్డుపై నుంచే వెళు తున్నాయి. మధ్యలో అనేక గ్రామాలు, పట్టణా లు ఉండడంతో ట్రాఫిక్ దారుణంగా ఉంటోంది. రహదారి మాత్రం ఇరుగ్గా ఉండడంతో నిత్యం నరకమే. దీన్ని కూడా పీపీపీ విధానం ద్వారా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

నిర్మాణానికి ఓకే...

ఈ రెండు రహదారులను పీపీపీ విధానంలో భారీగా అభివృద్ధి చేయాలని నిర్ణయించిన ప్రభు త్వం వీటి నిర్మాణ సాధ్యాసాధ్యాలపై అధ్యయ నం చేయించడానికి సర్వే బాధ్యతలను ఎల్ఎన్ మాలవ్య అనే సంస్థకు గతేడాది మేలో అప్పగించింది. మధ్యప్రదేశ్‌కు చెంది ఈ సంస్థ ఇటీవల తన సర్వే పూర్తిచేసింది. ఈ ఏడాది నవంబరు వరకు ఈ రెండు రోడ్లపై కూలంకుష సర్వే జరి పింది. ఇప్పుడున్న వాహనాల రద్దీ తదుపరి కొన్నేళ్లలో ఎలా పెరుగుతుంది? పీపీపీ విధానం లో రహదారులను నిర్మించే కంపెనీలకు ఆ తర్వాత టోల్ వసూలు ద్వారా డబ్బులు వచ్చి లాభదాయకంగా మారుతుందా? లేదా అనేదాని పై సర్వే చేసి తాజాగా పచ్చజెండా ఊపింది. పీపీపీ విధానంలో ఈ రెండింటి నిర్మాణం సాధ్య మేనని తేల్చింది. వివిధ రవాణా సంస్థల నుంచి డేటా సేకరించడంతోపాటు ఈ రోడ్లను అభివృద్ధి చేస్తే ఎంత కాలానికి పీపీపీ విధానంలో కాం ట్రాక్టర్‌కు అప్పగించవచ్చు, టోల్ వసూలు ఎంత చేయాల్సి ఉంటుంది. రహదారిని నిర్మించిన తర్వాత టోల్ ద్వారా కాంట్రాక్టర్‌కు వెచ్చించినం త మొత్తం రాకపోతే ప్రభుత్వం వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ ద్వారా ఎంత చెల్లించాలి? తది తర అంశాలపై డీపీఆర్‌లో వివరించింది. దీంతో ఎట్టకేలకు ఈ రెండు రహదారులకు మంచి రోజులు వచ్చినట్టు అయింది. కాగా కాకినాడ- జొన్నాడ రహదారిలో ఇప్పటికే పలు పట్టణాలు, గ్రామాలు భారీగా విస్తరించినందున నాలుగు లేన్ల కొత్త రహదారి అభివృద్ధికి భూములు, ఇళ్లు సేకరించాల్సి వస్తుందని, అదే జరిగితే ఖర్చు భారీగా ఉంటుందని ఇప్పటికే ఆర్అండ్‌బీ అధికా రులు ఓ అంచనాకు వచ్చారు. ఈ నేపథ్యంలో కరప, వేళంగి, మండపేట, ఆలమూరు మీదుగా కొత్తగా బైపాస్‌లు నిర్మించాల్సి ఉంటుందని చెబు తున్నారు. ఇందుకు రూ.225 కోట్ల వరకు ఖర్చ య్యే అవకాశం ఉందని విశ్లేషిస్తున్నారు. అలాగే కెనాల్ రోడ్డుకు సైతం నాలుగు రహదారులు నిర్మించాల్సి రావడం, అటు అనపర్తి, వేమగిరి పట్టణాల మీదుగా రహదారి వెళ్తుండడంతో వీటి ని బైపాస్ చేస్తూ కొత్తగా రోడ్డు నిర్మించాల్సిన అవసరం ఉంది. అలాగే కేశవరం, వేట్లపాలెం, బ్రహ్మదేవం ప్రాంతాల్లో కాలువ, రైల్వే ట్రాక్, రోడ్డు పక్కపక్కనే ఉన్నాయి. ఈనేపథ్యంలో వీటి వద్ద కూడా బైపాస్ అవసరం. దీనికి మొత్తం రూ.170 కోట్ల వరకు వ్యయం అవుతుందని అధి కారులు అంచనాకు వచ్చారు. కాగా ఈ రెండు రోడ్లకు భూసేకరణ అంతా రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సి ఉంది. ఆ తర్వాత వీటిని ప్రైవేటు సం స్థ నిర్మిస్తుంది. భూసేకరణ ఎంత అవసరమో తేల్చాలని ప్రభుత్వం ఆదేశించిన వెంటనే రం గంలోకి దిగడానికి అధికారులు సిద్ధమయ్యారు.

# అంతర్జాతీయ సదస్సులో ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థుల పరిశోధనా ప్రతిభ



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు అంతర్జాతీయ సదస్సులో తమ పరిశోధనా పత్రాన్ని ప్రజెంట్ చేసి కళాశాలకు గౌరవం తెచ్చారు. మెటావర్స్ 5.0 సుస్థిర తయారీపై నిర్వహించిన ఈ సదస్సును ఒడిశా రాష్ట్రం గునుపూర్‌లోని గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ యూనివర్సిటీ మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం మంగళవారం నిర్వహించింది.విద్యార్థులు సమర్పించిన పరిశోధనా పత్రం మెషిన్ లెర్నింగ్ ఆధారిత లోడ్-డిఫ్లెక్షన్ విశ్లేషణ-సింప్లీ సపోర్టెడ్ బీమ్ పై లీనియర్ రిగ్రెషన్ వినియోగం అనే అంశంపై ఉంది. ఈ పరిశోధన పత్ర రూపకల్పనలో ఎస్. అయేషా సిద్ధికా, బి. ఉషా రాణి మెకానికల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన వారు కాగా, కె. అమృత, జి. మోజెస్ కృపాకర్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగానికి చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పరిశోధనకు కళాశాల ఆర్ అండ్ డి విభాగం అధ్యాపకులు డా. ఎం. లక్ష్మణ్ రావు, డా. కె. సింగయ్య, కె. కోటయ్య మార్గదర్శకత్వం వహించారు.

కరస్పాండెంట్ డా. కె. విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో పరిశోధన ప్రదర్శించడం గర్వకారణమని తెలిపారు. ఆధునిక సాంకేతిక రంగాల్లో వారు సాధించిన విజయాలు కళాశాల విద్యా నాణ్యతను ప్రతిబింబిస్తాయని అన్నారు. ఇలాంటి విజయాలు మరింత మంది విద్యార్థులను పరిశోధన వైపు ప్రోత్సహిస్తాయని పేర్కొన్నారు.

ప్రిన్సిపాల్ డా. సి. హెచ్. రవి కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు పరిశోధనలో ముందుకు రావడం అభినందనీయం అని తెలిపారు. సాంకేతిక ఆధారిత పరిశోధనలు భవిష్యత్తు ఇంజినీరింగ్ అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ వి. హరి బాబు, విభాగాధిపతులు, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

# వైసీపీ కార్యకర్తలకు అండగా ఉంటా! వైసీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం సంస్థాగత నిర్మాణంలో భాగంగా మాజీ శాసన సభ్యులు, కందుకూరు నియోజకవర్గ ఇంచార్జి బుర్రా మధు సూదన్ యాదవ్ స్థానిక పార్టీ కార్యాలయంలో కందుకూరు టౌన్ అధ్యక్షులు షేక్ రఫీ ఆధ్వర్యంలో కందుకూరు టౌన్ పరిశీలకులు తోకల కొండయ్య పర్యవేక్షణ లో 2,3 4,5,6 8,9,10వవార్డు నాయుకులు సమావేశం మంగళవారంజరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరితగతిగా వార్డు కమిటీ లను పూర్తి చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం దిశగా కందుకూరు నియోజకవర్గంలోని ప్రతి పంచాయతీలో ప్రతి వార్డులో కమిటీలు పూర్తి చేయాలని పార్టీకి పనిచేసిన వారికి అన్నివేళలా అండగా నేనుంటానని ఆయన అన్నారు. పార్టీ పనిచేసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కూచిపూడి నాట్య గురువు కే. లక్ష్మీని అభినందించిన ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజాబాబు





ఎస్పి హర్షవర్ధన్ రాజు ఒంగోలు క్రైశీకౌంటర్ ప్రతినిధి, 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన వేడుకలలో శ్రీ విజ్ఞేశ్వర కూచిపూడి నాట్య లయశీకు చెందిన నాట్య గురువు కే. లక్ష్మీని ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజాబాబు ప్రసంశించారు. ఈ వేడుకలలో కూచిపూడి నాట్యాన్ని శ్రీ విజ్ఞేశ్వర కూచిపూడి నాచారాలయంలో శిక్షణ పొందుతున్న స్టూడెంట్ రుషికా రెడ్డి. చక్కటి నాట్యాన్ని ప్రదర్శించారు .గరుడ గమన నాట్యాన్ని చక్కగా ప్రదర్శన చేయటం జరిగింది చిన్నారిని అద్భుతంగా తీర్చిదిద్దిన నాట్య గురువు కే లక్ష్మి ప్రశంసనీయమని ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజబాబు అన్నారు. ఈ సందర్భంగా నాట్య గురువు కే లక్ష్మీనీ పలువురు ప్రశంసించారు. కూచిపూడి నాట్యం నేర్పడం ద్వారా విద్యార్థుల్లో సంస్కారం వారిలో సృజనాత్మకత విలువలు పెరుగుతాయని అన్నారు. 7780698718 నెంబర్ను సంప్రదించాలని నాట్య గురువుకే లక్ష్మి చెప్పారు. 77 వ గణతంత్ర వేడుకలు సందర్భంగా మాకు ఈ అవకాశాన్ని కల్పించిన ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజాబాబుకు కనపడి ఉంటామని నాట్య గురువుకే లక్ష్మి తెలిపారు. చిన్నప్పటినుండి చిన్న చిన్నారులకు కూచిపూడి నాట్యాన్ని నేర్పటం ద్వారా వారిలో నైతిక విలువలు ఆధ్యాత్మిక భావన పెరుగుతాయని పేర్కొన్నారు.

# ఉపాధి హామీ మెటీరియల్ కోటాపై కేంద్రం మెలిక

**పది పనులు మించితే కొత్తవి కుదరదు**
**ఇప్పటికే ఒక్కో పంచాయతీలో వందలాది పనులు మంజూరు**
**తాజాగా రూ.65కోట్లతో రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణంపై అయోమయం**
**ఆర్థిక సంవత్సరం ముగింపు వేళ ఆంక్షలు**
**నిధుల వినియోగంపై గందరగోళం**




క్రైం కౌంటర్ న్యూస్ : ఒంగోలు, జనవరి 27 : ఉపాధి హామీ పథకం మెటీరియల్ కోటా నిధులతో చేపట్టే పనుల విషయంలో కేంద్ర ప్రభుత్వం మెలిక పెట్టింది. నిధుల వినియోగంపై కొన్ని కఠిన నిబంధనలు విధించింది. ఆర్థిక సంవత్సరం ముగింపు సమయంలో ఈ తరహా నిబంధనలు విధించడంతో కోట్లాది రూపాయలతో చేపట్టే సీసీరోడ్లు, డ్రెయిన్‌లు ఇతర పనులు చేపట్టడంలో గందరగోళ పరిస్థితి నెలకొంది. ఇప్పటివరకు ఉపాధి పథకం ద్వారా కూలీలకు గ్రామాల్లో పనులు కల్పించి వారికి వేతనాలు లభించేలా చూసేవారు. అదేసమయంలో జిల్లా యూనిట్‌గా ఏడాదిలో లభించే వేతన మొత్తంలో మూడింట రెండొంతులు మెటీరియల్ కోటా పనులు మంజూరు చేస్తున్నారు. అలా ఎనిమిది నియోజకవర్గాలతో కూడిన పూర్వపు జిల్లాలో గతేడాది వరకు కూలీలకు పనులు కల్పించడం ద్వారా సుమారు రూ.300 కోట్లు వేతన రూపంలో లభిస్తే మరో రూ.200కోట్లు మెటీరియల్ కోటా కింద దక్కాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ.180 కోట్ల మేర మెటీరియల్ కోటా నిధులు అందుబాటులో ఉంటాయని అధికారులు అంచనా వేశారు. అధికశాతం పురోగతిలో..

మెటీరియల్ కోటా నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైయిన్‌లు ఇతర నిర్మాణాలు చేపడతారు. అలాగే ప్రభుత్వ పథకాలైన పండ్లతోటలు, మొక్కల పెంపకం, ఇంకుడు గుంతలు, పొలాల్లో నీటి కుంటల తవ్వకాలు, గృహ నిర్మాణ పనులు, మినీగోకులాల నిర్మాణాలు ఇలా అనేక పనులు చేస్తారు. ప్రతిపనిని ఒక యూనిట్‌గా తీసుకుం టారు. అలా ఎన్ని పనులు అయినా ఆయా గ్రామాల్లో చేసేవారు. అలాంటిది తాజాగా పది పనులు మించి జరుగుతున్న గ్రామాల్లో కొత్తవి చేపట్టరాదని కేంద్రం ఆంక్షలు విధించింది. అయితే పూర్వపు జిల్లా పరిధిలో అన్ని గ్రామాల్లోనూ అంతకు పదిరెట్లు పనులు మంజూరై ఉన్నాయి. ఉదాహరణకు ఒక గ్రామంలో పది పంట కుంటలు, నాలుగైదు మినీగోకులాలు, రెండు, మూడు సిమెంట్ రోడ్లు, డ్రెయిన్‌లు, ఒక్కో కుటుంబానికి ఇచ్చే ఇంకుడు గంతలు ఇలా పెద్దసంఖ్యలో మంజూరు చేశారు. అలాంటి వాటిలో అధికశాతం పురోగతిలో ఉన్నాయి.

పెండింగ్ బిల్లుల చెల్లింపులు

మరోవైపు గత టీడీపీ ప్రభుత్వ (2024-29) కాలంలో చేసిన పనులకు పెండింగ్ బిల్లులు చెల్లింపు కోసం ఇటీవల కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ పునఃప్రారంభించారు. అందులోనూ వందలాది పనులు నమోదై ఉన్నాయి. అలా ప్రస్తుతం ఏ గ్రామంలో చూసినా పెద్దసంఖ్యలో పనులు మంజూరై ఉన్నాయి. కేంద్రం నిర్ణయంతో తాజాగా జిల్లా యంత్రాంగం మెటీరియల్ కోటా కింద మంజూరు చేసిన పనులు చేపట్టడానికి వీలు కావడం లేదు. గత ఆర్థిక సంవత్సరానికి రూ.180 కోట్ల మెటీరియల్ కోటా నిధులు అందుబాటు అంచనా వేసిన యంత్రాంగం పెండింగ్ బిల్లులకు రూ.65 కోట్లు, పండ్ల తోటలు, హౌసింగ్ ఇతర పథకాల పనులకు రూ.45 కోట్లు పోను రూ.65 కోట్లకు సీసీరోడ్లు, డ్రైన్లు ఇతరత్రా పనులు మంజూరు చేశారు. అందులో ఎనిమిది నియోజకవర్గాలకు ఒక్కొక్క నియోజకవర్గానికి రూ.6కోట్ల వంతున రూ.45 కోట్లు, సీఎం, డిప్యూటీ సీఎం హామీలకు ఇతర ప్రజాప్రతినిధుల ప్రతిపాదనలకు మరో రూ.20 కోట్లు మంజూరు చేశారు. ఇలాగైతే మురిగిపోతాయ్ పూర్వపు జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల్లోని 171 గ్రామాల్లో పనులు మంజూరు చేయగా తాజాగా కేంద్రం విధించిన ఆంక్షలతో ఏ ఒక్క గ్రామంలోనూ ఆ పనులు చేపట్టే అవకాశం లేకుండాపోయింది. రూ.లక్షతో చేసినా, రూ.10 లక్షలతో చేసినా, రూ.2లక్షలతో నిర్మించే మినీగోకులం అయినా ఒక పనిగా గుర్తించడంతో అయోమయం నెలకొంది. ఏ గ్రామంలో చూసినా పనులు పెద్దసంఖ్యలోనే ఉండటం ఇబ్బందికరంగా మారింది. మంజూరైన పనులలో కొద్దిగా చేసిన వాటిని రద్దుచేసి ఆ స్థానంలో కొత్తవి చేపట్టాలన్నా గతంలో ఒకశాతం చేసిన వాటిని సైతం రద్దుచేసే అవకాశం ఉండగా ప్రస్తుతం 30శాతంపైగా చేసిన వాటిని మాత్రమే పని పూర్తయినట్లుగా నమోదు చేయాలని ఆదేశించారు. దీంతో తాజాగా మంజూరైన రూ.65కోట్ల పనులపై గందరగోళం ఏర్పడింది. ఆర్థిక సంవత్సరం ముగింపులో ఈ నిబంధనలతో ఆ పనులు చేపట్టలేక మెటీరియల్ కోటా నిధులు మురిగిపోయే పరిస్థితి నెలకొంది. కేంద్రం ఆర్థిక భారాన్ని తగ్గించుకునేందుకు ఈ నిబంధనలు పెట్టినట్లు తెలుస్తోంది.

# ఐదు రోజుల పనిదినం కావాలి

**బ్యాంకు ఉద్యోగ సంఘాల డిమాండ్?**
**జిల్లావ్యాప్తంగా సమ్మె... ఒంగోలులో బైక్? ర్యాలీ**



క్రైం కౌంటర్ న్యూస్ : ఒంగోలు కార్పొరేషన్, జనవరి 27 : బ్యాంకు ఉద్యోగులకు పనిభారం తగ్గించేలా ఐదు రోజుల పనిదినాలు అమలు చేయాలని యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్‌బీయూ) జిల్లా కన్వీనర్ రాజీవ్ రతన్‌దేవ్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లావ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగులు అన్ని శాఖలను మూసివేసి సమ్మె చేపట్టారు. ఒంగోలులోని మినీస్టేడియం నుంచి నెల్లూరు బస్టాండ్ సెంటర్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక యూనియన్‌బ్యాంకు వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాజీవ్‌రతన్‌దేవ్ మాట్లాడుతూ కొన్నేళ్లుగా తమ న్యాయమైన డిమాండ్ ఐదు రోజుల పనిదినంకోరుతుండగా ప్రభుత్వం నుంచి ఆమోదం లభించడం లేదన్నారు. ఇండియన్ బ్యాంక్ అసోసి యేషన్, బ్యాంకు ఉద్యోగ సంఘాల మధ్య 2023 డిసెంబరులో పనిదినాల ఒప్పందం కుదిరిందన్నారు. దీనిపై కేంద్రప్రభుత్వం ఇంకా ఎలాంటి నోటిఫికేషన్ విడుదల చేయకపోవడం దారుణమన్నారు. ఈ జాప్యాన్ని నిరసిస్తూ యూఎఫ్‌బీయూ పోరాడుతుందని తెలిపారు. ప్రస్తుతం బ్యాంకుకు నెలలో కేవలం రెండు, నాల్గో శనివారం మాత్రమే సెలవులు ఉన్నా యన్నారు. మిగిలిన శనివారాలు కూడా సెలవుగా ప్రకటించాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నార న్నారు. ఎల్ఐసీ, ఆర్‌బీఐ, అనేక కేంద్రప్రభుత్వ కార్యాలయాల్లో ఇప్పటికే వారానికి 5 రోజులు పని విధానం అమలులో ఉందన్నారు. కేంద్రప్రభుత్వం బ్యాంకు ఉద్యోగులపై పనిభారం తగ్గించేలా ఐదు రోజులు పనిదినం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లావ్యాప్తంగా 500 బ్యాంకులు మూసివేయడంతో ఆర్థిక లావాదేవీలు నిలిచిపోయాయి. కార్యక్రమంలో ఏఐబీఓసీ ప్రతినిధులు రాజేష్ ఖన్నా, శ్రీనివాస్, కిషోర్‌రెడ్డి, రవి ప్రకాష్, ఎన్‌సీబీఈ సుధాకర్, ఏఐబీఈఏ ఉమాశంకర్, బ్రహ్మనాయుడు, హాసన్ పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా బ్యాంకు ఉద్యోగుల సమ్మె



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, ఐదు రోజుల పని దినాల విధానాన్ని డిమాండ్ చేస్తూ యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ ఇచ్చిన పిలుపుమేరకు దేశంలోని అన్ని బ్యాంకు ఉద్యోగులు అనేక ప్రజాసంఘాల మద్దతుతో ఈరోజు కందుకూరు లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ కార్యాలమశీ వద్ద సమ్మె మంగళవారం జరిగింది. 12 వ వేతన సవరణ ఒప్పందం సమయంలో బ్యాంకుల యాజమాన్యాలు ఐదు రోజుల పని దినాల అమలు పరుస్తామని అంగీకరించిన, కార్మిక వ్యతిరేక ప్రభుత్వం అయినటువంటి కేంద్ర ప్రభుత్వం తాము అంగీకరించిన దానికి స్పందించకుండా, అమలుపరచకుండా నిర్లక్ష్యం వహిస్తున్నది. దీనికి యావత్ బ్యాంకు ఉద్యోగులు ప్రభుత్వం యొక్క కఠిన వైఖరిని నిరసిస్తూ ఈ సమ్మెకు పూనుకున్నారు. ఈ సమ్మెలో భాగంగా అనేక మంది బ్యాంకు ఉద్యోగులు, ప్రజా సంఘ నాయకులు, రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగులు పాల్గొని ఎస్బిఐ రీజనల్ ఆఫీసు నుండి అంబేద్కర్ స్టాచ్యూ వరకు ర్యాలీ నిర్వహించి, బ్యాంకు ఉద్యోగుల న్యాయమైన కోరికను వెంటనే అమలుపరచాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో కామ్రేడ్ ఎమ్ అశోక్, డి వెంకటేశ్వర్లు, కే చరణ్ తేజ, బి కిరణ్ కుమార్, పి నరేష్, పి కోటేశ్వరరావు, డి కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈనాడు ప్రతిభా పాటవ పోటీలలో మొదటి బహుమతి నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు

## స్కూల్ డైరెక్టర్ వి. షాలిని రెడ్డి!






క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, ఈనాడు జాతీయ దినపత్రిక నిర్వహించిన మండల స్థాయి ప్రతిభాపాటవ పోటీలలో పాల్గొన్న కందుకూరు నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు విశేషమైన ప్రతిభను కనపర్చి ప్రథమ బహుమతులను సాధించటం పట్ల స్కూల్ డైరెక్టర్ వి. షాలిని రెడ్డి ఒక ప్రకటనలో విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. మండల స్థాయిలో జరిగిన క్విజ్ పోటీల్లో స్కూల్ విద్యార్థి జి.చరణ్, డ్రాయింగ్ పోటీలో ఎ. వైష్ణవి ప్రథమ బహుమతి సాధించి ఉన్నతాధికారుల చేతులు మీదగా బహుమతిని అందుకోవడం జరిగినది. ఉన్నతాధికారుల చేతులు మీదుగా బహుమతులు అందుకున్న విద్యార్థులకు అభినందనలు తెలియజేసిన వారిలో స్కూలు ప్రదోనోపాధ్యాయులు ప్రకాష్, వి. మర్రెడ్డి, కరణం శ్రీనివాసరావు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ఉన్నారు.

# వ్యక్తులు కాదు.. పార్టీ ముఖ్యం

క్రైం కౌంటర్ ప్రతినిది ఒంగోలు, జనవరి 27 'వ్యక్తులు ముఖ్యం కాదు, పార్టీ ముఖ్యం. వ్యవస్థ ముఖ్యం. దానిని అర్థం చేసుకొని ప్రతి ఒక్కరూ పనిచేయాలి' అని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా అన్ని పార్లమెంట్? నియోజకవర్గ కమిటీలను నియమించిన టీడీపీ.. ఆ కమిటీ సభ్యులతో మంగళవారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వర్క్?షాపు నిర్వహించింది. ఒంగోలు పార్లమెంట్? కమిటీ అధ్యక్షుడు, శాసనసభ్యుడు డాక్టర్? ముక్కు ఉగ్రనరసింహారెడ్డి నేతృత్వంలో పార్లమెంట్? ప్రధాన కార్యదర్శి కొఠారి నాగేశ్వరరావుతో పాటు 40మంది సభ్యులు హాజరయ్యారు. కమిటీ సభ్యులందరితో తొలుత సంయుక్తంగా, అనంతరం పార్లమెంట్? అధ్యక్ష, కార్యదర్శులు, ఉపాధ్యక్షులతో విడివిడిగా వర్క్?షాపులను నిర్వహించారు. పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్?, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఇతర ముఖ్యనేతలు పార్టీ బాధ్యతల నిర్వహణపై దిశానిర్దేశం చేశారు.

# సినిమా



## ఆ నమ్మకమే ఈ స్థాయికి చేర్చింది..

కానీ నేడు అదే నటి భారతదేశ అత్యున్నత భవనంలో గౌరవ అతిథిగా అడుగుపెట్టింది. దేశ ప్రధాని, రాష్ట్రపతి వంటి దిగ్గజాలు ఉన్న వేదికపై ఆమె పేరు మారుమోగింది. తన గతాన్ని తలచుకుంటూ ఆమె చేసిన ఒక పోస్ట్ ఇప్పుడు నెట్టింట కన్నీళ్లు పెట్టిస్తోంది. కేవలం నటిగానే కాదు, వ్యక్తిగా కూడా ఆమె ఎందరికో స్ఫూర్తి. ఇటీవల రెండో వివాహం చేసుకుని కొత్త జీవితాన్ని ప్రారంభించిన ఈ స్టార్ బ్యూటీ, ఇప్పుడు ఢిల్లీ వేదికగా దేశవ్యాప్తంగా హాట్ టాపిక్ అయ్యారు. ఇంతకీ ఆ వేడుకలో ఆమె ఏం చెప్పింది? ఆమె ధరించిన ఆ గ్రీన్ శారీ వెనుక ఉన్న విశేషాలేంటో తెలుసుకుందాం..

రాష్ట్రపతి భవన్?లో ..

భారతదేశ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్?లో నిర్వహించిన 'అట్?హోమ్' రిసెప్షన్?కు సమంత హాజరయ్యారు. జనవరి 26న జరిగిన ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధనఖర్ వంటి ఎంతోమంది ప్రముఖులు పాల్గొన్నారు. వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన వారికి మాత్రమే దక్కే ఈ అరుదైన అవకాశం సమంతకు లభించడం ఆమె అభిమానులకు గర్వకారణంగా మారింది.

ఈ సందర్భాన్ని పురస్కరించుకుని సమంత సోషల్ మీడియాలో షేర్ చేసిన మాటలు అందరినీ ఆలోచింపజేస్తున్నాయి. "చిన్నప్పటి నుంచి నాకు ప్రోత్సహించే వాళ్లు లేరు. ఒకరోజు నేను ఇలాంటి స్థాయికి చేరుకుంటానని చెప్పే అంతర్గత స్వరం కూడా అప్పట్లో లేదు. ఇలాంటి కలలు ఒకప్పుడు చాలా పెద్దవిగా అనిపించాయి. అయినా నేను ఆగకుండా ముందుకు సాగాను. ఈ దేశం నాకు అవకాశం ఇచ్చింది, అందుకు నేను ఎప్పటికీ కృతజ్ఞురాలిని" అంటూ ఆమె రాసిన మాటలు ఆమె పడిన కష్టాన్ని ప్రతిబింబించాయి.





## ఇది ఫ్లవర్ కాదండోయ్.. పవర్ ఫుల్ మెడిసిన్..!

అనాస పువ్వు .. ఇది ఒకరకమైన సుగంధ ద్రవ్యం.. ప్రతి వంటింట్లోనూ తప్పనిసరిగా ఉంటుంది. దీనినే స్టార్ పువ్వు అని కూడా అంటారు. ఇది వంటలకు రుచిని ఇవ్వడంతో పాటు అనేక ఆరోగ్య ప్రయోజనాలనూ అందిస్తుంది. ముఖ్యంగా మనం తీసుకున్న ఆహారాన్ని జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. పేగు కండరాల కదలికలను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం సమస్యను దరిచేరకుండా చేస్తుంది. అనాస పువ్వును తరచూగా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్యప్రయోజనాలేంటో ఇక్కడ చూద్దాం...

అనాస పువ్వులో యాంటీవైరల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచి అనేక రకాల ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడతాయి. జీర్ణశక్తిని పెంపొందించడంలో అనాస పువ్వు సహాయపడుతుంది. కడుపులో గ్యాస్, కడుపు ఉబ్బరం, అజీర్తి వంటి సమస్యలను సమర్థవంతంగా తగ్గిస్తుంది. అనాస పువ్వు తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. రక్తాన్ని శుద్ధి చేసి గుండెకు రక్త ప్రసరణను మెరుగుపర్చడం ద్వారా హృదయ సంబంధ వ్యాధులు రాకుండా కాపాడుతుంది.

రక్తంలో షుగర్ లెవెల్స్ కంట్రోల్ చేయడంలో అనాస పువ్వు ప్రభావవంతంగా పనిచేస్తుంది. దీనివల్ల డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. మూత్రనాళ ఇన్ఫెక్షన్?తో బాధపడేవారు అనాస పువ్వును తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ఇన్ఫెక్షన్లు రాకుండా నివారిస్తాయి. మహిళల్లో పీరియడ్స్ సమయంలో వచ్చే హార్మోన్ల అసమతుల్యతను తగ్గించడంలో అనాస పువ్వు ఉపయోగపడుతుంది. నెలసరి సమయంలో వచ్చే నొప్పులను కూడా తగ్గిస్తుంది. అనాస పువ్వులోని యాంటీఆక్సిడెంట్లు అనేక రకాల ఇన్ఫెక్షన్ల నుంచి చర్మాన్ని కాపాడతాయి. చర్మ సౌందర్యాన్ని రెట్టింపు చేస్తాయి.



## వీటి పవర్ తెలిస్తే అస్సలు వదలరు.

మెంతి కూరలో ఎన్నో పోషకాలతో పాటు.. ఔషధ గుణాలు పుష్కలంగా దాగున్నాయి.. మన భారతీయ వంటకాల్లో సర్వసాధారణంగా ఉపయోగించే ఒక అద్భుతమైన ఆకుకూర. ఇది కేవలం రుచిని పెంచడమే కాకుండా, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. దీనిని మెంతి లేదా మెంతి కూర అని కూడా పిలుస్తారు. రుచికి చేదుగా ఉన్నప్పటికీ, ఈ ఆకు అనేక పోషక విలువలను, అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. సాధారణంగా మెంతి ఆకులో చిన్న మెంతెం, పెద్ద మెంతెం అని రెండు రకాలుంటాయి. ఈ ఆకు శరీరానికి సంబంధించిన అనేక ఆరోగ్య సమస్యలను తగ్గించడంలో ఎంతగానో సహాయపడుతుంది.

మెంతికూర పోషక విలువలు, ఆరోగ్య ప్రయోజనాలు:

మెంతి ఆకులో కాల్షియం, ఇనుము, ఫాస్ఫరస్?లతో పాటు ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. అంతేకాకుండా, ఫైబర్ పుష్కలంగా లభిస్తుంది. ఈ పోషకాలు శరీరానికి బలాన్ని చేకూర్చి, వివిధ వ్యాధుల నుండి రక్షణ కల్పిస్తాయి.

లివర్ ఆరోగ్యం, డయాబెటిస్ నియంత్రణ: మెంతి ఆకు ముఖ్యంగా కాలేయ సమస్యలను తగ్గించడంలో తోడ్పడుతుంది. మధుమేహం ఉన్నవారికి ఇది చాలా మేలు చేస్తుంది. రక్తంలో షుగర్ స్థాయిలను అదుపులో ఉంచడానికి సహాయపడుతుంది.

చర్మ సంరక్షణ: చర్మ ఇన్ఫెక్షన్లు రాకుండా కాపాడుతుంది. దీనిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.

జీర్ణక్రియ, ఇతర సమస్యలు: మెంతి ఆకు ఆకలిని పెంచుతుంది. దగ్గు, మొలలు, వాంతులు, కీళ్ల వ్యాధులు వంటి అనేక సాధారణ వ్యాధులను నివారిస్తుంది. కడుపులోని నులిపురుగులకు ఇది మంచి ఔషధంగా పనిచేస్తుంది. అయితే, పప్పు దినుసులలో దీనిని అతిగా వేయకూడదు.. లేదంటే పప్పు చేదుగా మారుతుంది.

రక్తహీనత నివారణ: ఇందులో ఐరన్ పుష్కలంగా ఉండటం వల్ల రక్తహీనతను దూరం చేయడంలో సమర్థవంతంగా పనిచేస్తుంది.

కంటిచూపు మెరుగుదల: మెంతికూరలో అధికంగా ఉండే ఫైబర్ కంటిచూపును మెరుగుపరుస్తుంది. దృష్టి లోపాలు ఉన్నవారు ఈ ఆకును తమ ఆహారంలో ఎక్కువగా చేర్చుకోవడం మంచిది.

శరీర ఉష్ణోగ్రత నియంత్రణ: శరీర ఉష్ణోగ్రత అధికంగా ఉండేవాళ్లు మెంతికూరను తీసుకోవచ్చు. ఇది శరీరానికి చలువనిస్తుంది.. వేడి వలన వచ్చే అలర్జీలను దూరం చేస్తుంది. కఫం, పిత్త, వాతం వంటి రోగాలను దరిచేరనివ్వకుండా చేస్తుంది.

జ్ఞాపకశక్తి మెరుగుదల, క్యాన్సర్ నిరోధం: మెంతి ఆకు జ్ఞాపకశక్తిని పెంచుతుంది. ఇందులో ఉండే సఫోన్ మ్యూకలేట్ ధాతువులు క్యాన్సర్?ను నిరోధించడంలో సహాయపడతాయి.

హృదయ ఆరోగ్యం, ఇతర ప్రయోజనాలు: విటమిన్ ఎ సమృద్ధిగా ఉండటం వల్ల గుండెపోటు, అలర్జీలు, దృష్టి లోపాలు, రక్తహీనత వంటి వాటిని తొలగిస్తుంది. నరాల బలహీనతతో బాధపడేవారు కూడా మెంతి కూరను తమ ఆహారంలో భాగంగా చేసుకోవచ్చు.

ఇంకా ఎన్నో ప్రయోజనాలు..

## అసలెవరీ టీమిండియా స్టార్, ఏంటి ఆ కేసు?

భారత మాజీ క్రికెటర్ జాకబ్ మార్టిన్ జనవరి 26 రాత్రి మద్యం సేవించి కారు నడుపుతూ ఆగి ఉన్న కార్లను ఢీకొట్టిన కేసులో వడోదరలో అరెస్టు అయ్యాడు. అకోటా ప్రాంతంలోని పునీత్ నగర్ సొసైటీ సమీపంలో ఈ సంఘటన జరిగిందని ఇండియా టుడే నివేదించింది. మార్టిన్ తన ఎంజీ హెక్టర్ కారును నడుపుతుండగా, మద్యం మత్తులో వాహనంపై నియంత్రణ కోల్పోయి రోడ్డు పక్కన ఆగి ఉన్న మూడు కార్లను ఢీకొట్టాడు. మూడు వాహనాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.

భారీగా శబ్దం విని సమీపంలోని ప్రజలు బయటకు పరుగులు తీశారు. సమాచారం అందుకున్న వెంటనే అకోటా పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, మార్టిన్?ను విచారించి, ప్రమాదం జరిగిన సమయంలో అతను మద్యం తాగి ఉన్నాడని నిర్ధారించారు. ఆ తర్వాత మద్యం తాగి వాహనం నడుపుతున్నందుకు అతన్ని అరెస్టు చేశారు.

అదే రోజు రాత్రి, గోత్రి మదర్స్ స్కూల్ సమీపంలోని షాలిన్ ఫ్లాట్స్ టెర్రస్?పై మద్యం సేవించినందుకు మార్టిన్?తో సహా ఆరుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణ సందర్భంగా, మార్టిన్ తన కుమార్తె పుట్టినరోజు వేడుకల కోసం పార్టీ ఏర్పాటు చేసినట్లు, ఈ క్రమంలో మద్యం సేవించినట్లు తెలిపాడు.

మార్టిన్ ఇబ్బందుల్లో పడటం ఇదే మొదటిసారి కాదు. గతంలో పావురాలపై కాల్పులకు సంబంధించిన కేసులోనూ చిక్కుకున్నాడు.

అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, మార్టిన్ అకోటా ప్రాంతం నుంచి పునీత్ నగర్ సొసైటీకి ఇంటికి తిరిగి వస్తుండగా తెల్లవారుజామున 2:30 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. మద్యం మత్తులో ఉండటం వల్ల స్టీరింగ్?ను నియంత్రించడంలో విఫలమవడం వల్లే ఈ ప్రమాదం జరిగింది.

జాకబ్ మార్టిన్ క్రికెట్ కెరీర్..

జాకోబ్ మార్టిన్ కుడిచేతి వాటం మిడిల్ ఆర్డర్ బ్యాట్స్?మన్. అతను 1999, 2001 మధ్య 10 వన్డే ఇంటర్నేషనల్స్?లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. ఆ మ్యాచ్?లలో, అతను 158 పరుగులు చేశాడు. 2000లో పెర్త్?లోని లో పాకిస్థాన్?పై అతని అత్యధిక స్కోరు 39గా ఉంది.

దేశీయ క్రికెట్?లో మార్టిన్ కు అత్యంత విజయవంతమైన కెరీర్? ఉంది. అతను 1991--92 రంజీ ట్రోఫీ సీజన్?లో బరోడా తరపున ఫస్ట్-క్లాస్ అరంగేట్రం చేశాడు. జట్టులో అత్యంత విశ్వసనీయమైన బ్యాట్స్?మెన్?లో ఒకరిగా నిలిచాడు. 138 ఫస్ట్-క్లాస్ మ్యాచ్?లలో, అతను 46.65 సగటుతో 9,192 పరుగులు చేశాడు. ఇందులో 23 సెంచరీలు, 47 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

అతని ఉత్తమ సీజన్ 1998-99లో వచ్చింది. అతను ఒకే రంజీ ట్రోఫీ ప్రచారంలో 1,000 పరుగులు దాటాడు. ఈ ఘనతను చాలా తక్కువ మంది ఆటగాళ్ళు సాధించారు.



## వైభవ్, ఆయుష్ కాదు భయ్యో..

అండర్ 19 ప్రపంచకప్ 2026లో భారత జట్టు జోరు కొనసాగుతోంది. వరుసగా మ్యాచ్ లు గెలుస్తూ ఫైనల్ దిశగా సాగుతోంది. అయితే, ఇప్పటి వరకు టీమిండియా ఆటగాళ్లను వేధించిన ఓ సమస్యకు చెక్ పడింది. వైభవ్ సూర్యవంశీ లేదా కెప్టెన్ ఆయుష్ మాత్రే కానేకాదు.. అండర్-19 ప్రపంచ కప్ 2026లో టీమిండియా తరపున తొలి సెంచరీ సాధించిన ప్లేయర్ ఎవరో తెలుసా..? మిడిల్ ఆర్డర్ బ్యాట్స్?మన్ విహాన్ మల్హోత్రా నుంచి ఈ సెంచరీ రావడం గమనార్హం. టోర్నమెంట్?లో నిలకడగా ప్రదర్శన ఇస్తున్న భారత జట్టు లీగ్ దశలో ఒక్క సెంచరీ కూడా సాధించలేదు. కానీ, సూపర్ సిక్స్ రౌండ్?లోని మొదటి మ్యాచ్?లోనే వైస్-కెప్టెన్ విహాన్ అద్భుతమైన సెంచరీ సాధించడం ద్వారా ఆ నిరీక్షణకు ముగింపు పలికాడు. ఆతిథ్య జింబాబ్వేపై విహాన్ 107 పరుగుల అజేయ ఇన్నింగ్స్ ఆడాడు. టీమిండియా 352 పరుగుల బలమైన స్కోరును నమోదు చేయడంలో కీలకపాత్ర పోషించాడు.తొలి సెంచరీ ప్లేయర్?గా..

జనవరి 27వ తేదీ మంగళవారం బులవాయోలో జరిగిన సూపర్ సిక్స్ రౌండ్?లో భారత జట్టు తన తొలి మ్యాచ్?లో ఆతిథ్య జింబాబ్వేను ఎదుర్కొంది. ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ జట్టు భారీ స్కోర్ నమోదు చేసింది. బలమైన ఆరంభం తర్వాత, కేవలం 101 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత విహాన్ క్రీజులోకి వచ్చాడు. అక్కడి నుంచి అతను భారత ఇన్నింగ్స్?ను చక్కదిద్ది అత్యధిక స్కోరుకు తీసుకెళ్లాడు. అభిజ్ఞాన్ కుండుతో కలిసి సెంచరీ భాగస్వామ్యాన్ని కూడా పంచుకున్నాడు.

సూపర్ సిక్స్?లోనూ ఆగని దూకుడు..

ఈ సమయంలో, ఎడమచేతి వాటం బ్యాట్స్?మన్ టోర్నమెంట్?లో తన తొలి అర్ధ సెంచరీని సాధించాడు. తరువాత, 49వ ఓవర్?లో, విహాన్ దానిని అద్భుతమైన బౌండరీతో సెంచరీగా మార్చాడు. 104 బంతులను ఎదుర్కొని ఈ మైలురాయిని చేరుకున్నాడు. ఆ విధంగా, ఈ అండర్-19 ప్రపంచ కప్?లో సెంచరీ చేసిన తొలి భారతీయ బ్యాట్స్?మన్?గా విహాన్ నిలిచాడు. అతను చివరి ఓవర్ వరకు ఆడి 107 బంతుల్లో 109 పరుగులతో నాటౌట్?గా నిలిచాడు. అతని ఇన్నింగ్స్?లో 7 ఫోర్లు ఉన్నాయి. దీంతో భారత జట్టు 8 వికెట్ల నష్టానికి 352 పరుగులు చేసింది.



Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H.No. 1-94, Nekunampuram, Pokur, Prakasam, Andhra Pradesh - 523113. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com